

గీసుగొండ : ధర్మారంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

పరకాల/శాయంపేట/గీసుగొండ, అక్టోబర్ 18 : పట్టణంలోని శ్రీ భవానీ కుంకేశ్వర ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వై భవంగా కొనసాగుతున్నాయి. బుధవా రం అమ్మవారు మ హాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు శైవాగమ పండితులు కోమాళపల్లి సంపత్‌కుమారశర్మ తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ఈవో వెంకటయ్య, వంశపారంపర్య పురోహితుఉడు నాగభూషణశర్మ పాల్గొన్నారు. శాయంపేటలోని శ్రీవెంకటేశ్వర శివ మార్కండేయ స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకుడు మార్త రాజ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో సేవా గణేశ్, శ్రీ అంజలి సేవా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజులు చేశారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివకుమార్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు మల్లేశం, రాజు, యుగేందర్, కృష్ణ, కరుణాకర్, సురేశ్, రాజు, శివ, నాగరాజు పాల్గొన్నారు.

## 'బీసీలు ఐక్యతగా ఉండాలి'

ఆత్మకూరు, అక్టోబర్ 18 : బీసీలంతా ఐకమత్యంగా ఉండి సమస్యలను, హక్కులను సాధించుకోవాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళీప్రసాద్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో దామెర, ఆత్మకూరు మండలాలకు చెందిన ఓబీసీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పద్మశాలి సంఘం నాయకులు ఇర్సడ్ల సదానందం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పగడాల కాళీ ప్రసాద్ హాజరై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా బీసీలు కలిసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నాగరాజు, డాక్టర్ మధుచందర్, మున్నూరుకాపు సంఘం నాయకులు గుళ్లపల్లి వెంకన్న, డాక్టర్ జగదీశ్వర్‌ప్రసాద్, బయ్య పైడి, పిట్టల రమేశ్, సూర చందర్, దామసాని శ్రీనివాస్, ఊగ సాయికృష్ణ, గట్టు వేణు, పూజారి రవి, యాద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మొగిలిచెర్ల విద్యార్థి



ఆడెపు ధర్మతేజ

గీసుగొండ, అక్టోబర్ 18 : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆడెపు ధర్మతేజ రాష్ట్రా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ ముఖర్జీ తెలిపారు. ఈనెల 21న మెదక్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ధర్మతేజ పాల్గొంటాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# 'చల్లా'ను అధిక మెజార్టీతో గెలిపిద్దాం

### బూత్ కమిటీల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారంగపాణి

సంగెం, అక్టోబర్ 18 : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు. మండలంలోని నార్లవాయి, నల్లబెల్లి, ముమ్మిడివరం, మొండ్రాయి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి సారంగపాణి హాజరై మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం 40రోజులపాటు నిరంతరాయంగా సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని హ్యాట్రిక్ సాధించేందుకు కష్టపడి పనిచేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇచ్చింది మొండ్రాయి ప్రజలదేనన్నారు. మరోసారి అదే మెజార్టీని ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల రైతుబంధు కన్వీనర్ కందకట్ల నరహరి, సొసైటీ చైర్మన్ సంపత్, సర్పంచులు గూడ కుమారస్వామి, కోడూరి రజితారమేశ్, ఎంపీటీసీలు కొనకటి రాణి-మొగిలి, కట్ల సుమలత నరేశ్, కిశోర్‌యాదవ్, కోఆప్షన్ సభ్యులు మన్సూర్‌అలి, నాయకులు అనుముల ప్రతాప్, మాదినేని రాజు, కొనకటి మొగిలి, కన్నెబోయిన రాజు, దేవుడు స్వామి, దేవేంద్రచారి, అనుముల చంద్రమౌళి, ప్రకాశ్, కోటి, శంకర్ పాల్గొన్నారు.



మొండ్రాయి బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి



సమావేశంలో మాట్లాడుతున్న జూలూరి లెనిన్

## 'చల్లా'తోనే గ్రామాల అభివృద్ధి

గీసుగొండ, అక్టోబర్ 18 : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయని నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలూరి లెనిన్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం నిర్వహించి కాకతీయ యూత్ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడిని తిరిగి గెలిపించుకోవాలని సూచించారు. ధర్మారెడ్డి పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడన్నారు. పేదల కోసం అనునిత్యం పనిచేస్తున్న నాయకుడిని, ప్రభుత్వాం గెలిపించుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ చిన్న, నాయకులు సుదర్శన్, మొగిలి, గఫూర్, సృజన్, దిలీప్, శ్రీకాంత్, యూత్ నాయకులు సందీప్, తరుణ్, అజిత్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## 'బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటాం'



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న గండ్ర గౌతంరెడ్డి

శాయంపేట అక్టోబర్ 18 : కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిత్యం వారికి అండగా ఉంటామని బీఆర్ఎస్ యువజన నాయకుడు, జీఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతంరెడ్డి తెలిపారు. మండలంలోని గోవిందపూర్ గ్రామానికి చెందిన కుడ్లే అంకూస్‌రావు బుధవారం మృతి చెందాడు. గౌతంరెడ్డి గ్రామానికి వెళ్లి అంకూస్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మన్ కుడె సుధాకర్‌రావు, ఎంపీటీసీ వావిలాల వేణుగోపాల్‌ప్రసాద్, సర్పంచ్ బైరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు బూర పైడి, మాజీ సర్పంచులు మోటే శంకర్‌రావు, నరకుమారస్వామి, సొల్ల కిష్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బూర రమేశ్, యువ నాయకులు దాసి శ్రావణ్ కుమార్, ఆకుల లక్ష్మణ్, ఉదర మహేశ్, నర్ర రాజు, బొత్త రాజయ్య, గ్రామ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



సామాజిక తనిఖీలో పాల్గొన్న డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్

## ఆత్మకూరులో సామాజిక తనిఖీ

ఆత్మకూరు, అక్టోబర్ 18 : ఆత్మకూరు మండలంలోని 16గ్రామ పంచాయతీలలో 2022-2023 ఆర్థిక సంవత్సరానికిగాను ఉపాధి హామీ పనుల్లో భాగంగా రూ.4,41,99,264ల విలువ గల పనులు చేశారు. ఎస్పీఆర్ నర్సయ్య ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం 12రోజులపాటు వివిధ గ్రామాల్లో చేసిన పనులపై పర్యవేక్షణ చేశారు. నివేదికను చివరి రోజైన బుధవారం డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో సమీక్షించారు. టీఏలకు రూ.10,530లు, ఈసీకి రూ.1,581లు, పీఆర్ ఏఈకి రూ.వెయ్యి చొప్పున ఫెనాల్టీ వేసినట్లు డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. ఫెనాల్టీలు రికవరీ చేయాలని ఆయన ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ నాగరాజు, ఎస్‌క్యూసీవో శ్రీనివాస్, ఏపీవో రాజిరెడ్డి, ఏఈ శ్రీలత, టీఏలు, పీఎస్‌లు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.



సమ్మయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

## మృతుడి కుటుంబానికి పరామర్శ

పరకాల, అక్టోబర్ 18 : గుండెపోటుతో మృతిచెందిన పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రేండ్ల సమ్మయ్య కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు బుధవారం పరామర్శించారు. ముందుగా సమ్మయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితారామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల తిరుపతిరెడ్డి, బిల్లా రమణారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

## జూనియర్ కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు

పరకాల, అక్టోబర్ 18 : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఎస్వీ క ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ స్వ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ఎక్కడ లేని విధంగా పూలనే దేవతగా కొలిచే మహిళల పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులను డిజిల్ పేమెంట్ల ద్వారా చెల్లించొచ్చు

### ఏడీఈ జగదీశ్‌బాబు

పరకాల, అక్టోబర్ 18 : విద్యుత్ బిల్లులు, ఇతర చెల్లింపులు డిజిటల్ పేమెంట్ల ద్వారా చెల్లించొచ్చని అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ జగదీశ్‌బాబు తెలిపారు. పరకాల పట్టణంలో బుధవారం విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్లపై అవగాహన కల్పించి కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను, ఆన్‌లైన్ ద్వారాగానీ, తమ సెల్ ఫోన్లో డిజిటల్ పేమెంట్ల ద్వారా చెల్లించొచ్చని తెలిపారు. కార్యక్రమంలో పరకాల ఏడీఈ దేవేందర్, ఏఏఈ జీ సత్యానారాయణ, ఏఏవో శ్రీనివాసులు. సబ్‌ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఎఫ్‌ఎం చేరాలు, లైన్‌మెన్‌లు బీ సోమ్లానాయక్, ఈ శ్రీనివాస్, సోమయ్య, అబ్దుల్‌ఖాదర్, అశోక్ పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఏడీఈ జగదీశ్‌బాబు

### నగదు రహిత విద్యుత్ బిల్లులు చెల్లించాలి..

దామెర : విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయాలని పరకాల ఏడీఈ జే దేవేందర్ సూచించారు. బుధవారం దామెర మండలంలోని కోగిల్వాయి, దామెర, ఊరుగొండ, పసరగొండ, తక్కళ్లపహాడ్ గ్రామాల్లో ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో నగదురహిత ఆన్‌లైన్ సేవలపై వినియోగదారులకు అవగాహన సదస్సులు జరిగాయి. సదస్సుల్లో దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ ఫోన్‌పే, గుగూల్‌పే, పేటీఎం తదితర డిజిటల్ సేవల ద్వారా ఏ సమయంలోనైనా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చన్నారు. సదస్సులలో ఏఏవో పీ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ గుర్రం రమేశ్, సబ్‌ఇంజినీర్ సీహెచ్ చందన, సతీశ్, ఎల్‌ఐఎస్ ఎం రవీందర్, ఎస్ వేణుగోపాల్, ఎల్ ఎం మనోహర్, సురేశ్, రవి పాల్గొన్నారు.